గిరిజన అభివృద్ధిని నీరుగారుస్తున్న ఎంపీడీవో

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయినా స్థానిక ఎంపీడీవో గిరిజన అభివృద్ధినీ పూర్తిగా నీరుగారుస్తున్నారని, మండల ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. గడిచిన మూడు మాసాల క్రితం మండల సర్వసభ్య సమావేశం జరిగేది. సమావేశంలో 18 పంచాయతీల్లోని గల ప్రజా ప్రతినిధులు ముఖ్య సమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రస్తావించారు. అయితే హఠాత్తుగా ఏ టువంటి సమాచారం లేకుండా కొన్ని శాఖ అధికారులతో శనివారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో నిర్వహించారు. ఈ సమావేశ ఆంతర్యం ఏమిటో ప్రజా ప్రతినిధులకు అర్థం కాని విధంగా ఉంది. మండల అభివృద్ధి. కాంక్షిస్తూ నిరంతరం కృషి చేసే స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశాలు కే పరిమితమే తప్ప పరిష్కార మార్గానికి చొరవ చూపడం లేదని సమావేశానికి హాజరైన సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి ఎంపీపీలు బహిరంగంగా విమర్శనాలు చేస్తున్నారు. దీనికి తోడుగా సంబంధిత శాఖల అధికారులు పలు అభివృద్ధి పనులపై గ్రామస్థాయిలో చొరవ చూపడం లేదని, సమావేశంలో ప్రస్తావించినప్పటికీ ఆ ప్రస్తావనని జవదాటి ప్రయత్నించడంలో ఎంపీడీవోకు సాటి లేరని చెప్పవచ్చు. సంబంధిత అధికారులకు వెన్నుదన్నుగా ఎంపీడీవో ఉండడంతో సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో ఏ ఒక్క అధికారి కూడా హాజరుకాని సందర్భాలు అనేకం ఉన్నాయి. సర్వస్వశ్య సమావేశంలో గ్రామస్థాయిలో ఉన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గానికి స్థానిక నాయకుల సేవ భావానికి ఎంపీడీవో చులకన భావంతో పంచాయతీ స్థాయి ప్రజా ప్రతినిధుల ఆశలకు నిరాశ కలుగుతుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ఇటువంటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉంటే మండల అభివృద్ధి పూర్తిగా నీరుగారే పరిస్థితి ఏర్పడుతుందని గిరిజన ప్రజా ప్రతినిధులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి స్థానిక ఎంపీడీవో నిర్లక్ష్య ధోరణి పై దృష్టి సారించి గిరిజన ప్రజల అభివృద్ధి కాంక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజా ప్రతినిధులు ఆకాంక్షిస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం... పర్యవేక్షణ లోపంతోనే రెండేళ్లలో 61మంది విద్యార్థులు మృతి

- మంత్రులు నారా లోకేష్, గుమ్మడి సంధ్యారాణి నోరు మెదపకపోవడం విడ్డూరం
- పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-కొయ్యూరు : అధికారులు పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్లే గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థులు మరణ మృదంగం కొనసాగుతుందని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆరోపించారు. శనివారం కొయ్యూరు ఏపీ ఆర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు సందర్శించారు. ఇదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఇటీవల మృతి చెందిన వంతల మనోజ్ తేజ్ మృతికి గల కారణాలపై విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలు బారిన పడకుండా ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదువుపై మక్కువ చూపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర్ రాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వివిధ పాఠశాలల్లో గత రెండు సంవత్సరాల కాలంలో 61 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మృతి చెందారని అలాగే ఈ ఆరు నెలల కాలంలో మరింత ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయని ఆయన అన్నారు. మైదాన ప్రాంతంలో మాత్రం ఇన్ని మరణాలు ఎక్కడ కూడా సంభవించడం లేదని ఆయన అన్నారు. మన్యంలో ఇన్ని మరణాలు సంభవిస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కానీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కానీ నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. డిజిటల్ క్లాసులు బోధించడం మినహా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు.అలాగే గురుకుల పాఠశాలలో విద్య బోధించే ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలంటూ 280 మంది గత 40 రోజులు పైబడి దీక్షలు చేస్తున్న వారి సమస్యలు కూడా పట్టించుకోకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదుగు రమేష్ వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, చింతపల్లి మాజీ ఏఎంసీ చైర్మన్ జైతి రాజులమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు వైసిపి పార్టీ అల్లూరిజిల్లా కార్యదర్శి సుమర్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అరకు ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు : ఐటీడీఏ పీవో అభిషేక్

విశాలాంధ్ర-అరకులోయ : వచ్చే ఏడాది జనవరి 31వ తేదీ నుండి 2వ తేదీ వరకు 3 రోజులపాటు జరగనున్న ఆంధ్ర ఊటీ అరకు ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ తెలిపారు. అరకు ఉత్సవ ఏర్పాట్ల పరిశీలనకు శనివారం ఆయన అరకులోయలో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రాజెక్టు అధికారి ఉత్సవాల జరిగే వేదికను.. ప్రముఖులు వచ్చే హెలీప్యాడ్ వేదికను, వాహనాలు రాకపోకలు సాగించే రహదారిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్రా ఊటీ అందాల అరకులోయ ఉత్సవాలను అత్యంత ఘనంగా వైభవోపేతంగా నిర్వహించాలని నిర్ణయించమన్నారు.జిల్లా కలెక్టర్ అరకు ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని సంకల్పించారు అన్నారు. విజయవంతంగా అరకు ఉత్సవం నిర్వహించి జాతియ అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రా ఊటీ అరకుకు పేరు ప్రఖ్యాతలు అల్లూరి జిల్లా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 31వ తేదీ నుండి 2వ తేదీ వరకు జరిగే అరకు ఉత్సవ కార్యక్రమాలు గిరిజన సాంస్కృతి సంప్రదాయాలు ప్రతిభ మించే విధంగా ఉంటాయని ఆయన తెలిపారు.జిల్లా,సబ్ డివిజన్, మండల అధికారుల సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నూతన కూటమి ప్రభుత్వంలో అరకు ఉత్సవాలు ప్రపంచ ఖ్యాతి సాధించే విధంగా ఉండాలని సంకల్పంతో ఇప్పటినుండే విశేష కృషి జరుపుతూ ముమ్మరి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.అరకు ఉత్సవం అంటే ప్రపంచానికే తలమానికమని దేశానికి గర్వకారమని రాష్ట్రానికి మణిహారమని దీని దృష్టిలో పెట్టుకొని అన్ని శాఖల అధికారులు అరకు ఉత్సవ్ విజయవంతం కావడానికి పగలు రాత్రి శ్రమించాలని శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పర్యటన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి అభిషేక్‌తో పాటు జాయింట్ కలెక్టర్, పర్యాటక అభివృద్ధి శాఖ అధికారి, స్థానిక తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో లవరాజు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీలేరులో మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు మార్కెట్‌లో శనివారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీలేరు పంచాయతీ నాయకులు, స్థానికులు కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ కార్యదర్శి కారే శ్రీనివాస్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశానికి ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. దేశాన్ని ఆర్థిక మాధ్యం నుంచి గట్టెక్కించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, ఉప సర్పంచ్ కే.వల్లీ ప్రసాద్, వి.అప్పారావు, విద్యుత్ కార్మిక అధ్యక్షులు లక్ష్మణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించండి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితుల భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్, చింతూరు ఆర్ అండ్ ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల భూ సమస్యలు పరిష్కారం గూర్చి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చింతూరు డివిజన్ లోని కూనవరం, చింతూరు, ఏటపాక, విఆర్ పురం మండలాలకు సంబంధించిన పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేసే విధంగా వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూములను రైతులకు చూపించాలని సూచించారు. దేవీపట్నం మండలంలోని పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కాలనీలకు సంబంధించిన బాధితులకు స్మశాన వాటికలు ఉన్నది లేనిది గుర్తించి భూ సేకరణ చేయాలని, అందులో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా గిరిజనేతరులకు గోకవరంలో భూములు కేటాయింపు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల కోసం కూటమి కార్యకర్తల ఎదురుచూపులు

కష్టపడ్డ కార్యకర్తలకు అవకాశాలు దొరికేనా..?

విశాలాంధ్ర-పాడేరు : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు ఎనిమిది నెలలు కావొస్తుంది.పార్టీ కోసం కష్టపడిన ఎంతోమంది కార్యకర్తలకు సముచిత స్థానాలు లభించలేదని విమర్శాలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి వరుసగా నామినేటెడ్ పోస్టులు తీస్తున్నప్పటికీ అందులో నిజాయితీగా పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు దక్కటం లేదని కార్యకర్తలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.మొన్నటికి మొన్న నీటి సంఘం ఎన్నికలు జరిగినా కూడా పార్టీ కోసం నిరంతరం కష్టపడిన ఎంతోమంది కార్యకర్తలకు పదవులు దక్కలేదని విమర్శలు లేకపోలేదు. కార్యకర్తల ఆశలు ఆడియాసలుగా మిగిలిపోతుందని నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకముందు అయినా జనవరి నెలలో తీస్తామని చెప్తున్న వ్యవసాయ కమిటీ నామినేటెడ్ పోస్టులైన పార్టీ కోసం నిరంతరం పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కుతాయ..? లేదా అని కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు కలిసి ఉండటం వలన అనేకమంది స్థానిక నాయకులు పార్టీల కోసం కష్టపడి పనిచేస్తున్నారు.వారు పార్టీని నిలబెట్టడానికి పార్టీల కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవ చేయాలంటే వారికి ఏదో ఒక నామినేటెడ్ పోస్ట్ ఉండాలని లేకపోతే ప్రజల్లో వెల్లలేమని పార్టీ అధిష్టానాల దగ్గర మొర పెట్టుకుంటున్నట్లు విశ్వాసనీయత సమాచారం. ఎవరి స్థాయికి తగ్గట్టు వారి అధిష్టానల దగ్గర నామినేటెడ్ పోస్టుల కోసంమంతనాలు జరుపుతున్నట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించు కుంటున్నారు. కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కేనా...?లేక అధిష్టానాల దగ్గర మంతనాలు జరుపుతున్న వారికి నామినేటెడ్ పదవులు దక్కేనా వేచి చూద్దాం.

దళారులకు అమ్మొద్దు... కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం

జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : దళారులకు అమ్మొద్దు కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం, మర్దగూడలో కాఫీ రైతులతో మాట్లాడుతున్న జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీలో మర్దగూడ.బీస్ పురం. గ్రామంలో మాజీ మంత్రి జీసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు ఎగువ శోభ పంచాయతీ బీసుపురం మర్దగూడ గ్రామాల్లో పర్యటించి రైతులతో సమావేశమై కాఫీ దిగుబడి చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జీసిసి చైర్మన్. కిడారి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ. గిరిజనులు పండిస్తున్న కాఫీ పంటలకు కచ్చితంగా గిట్టుబాటు ధర కల్పిస్తామని పాచిపెంట కేజీ 320 రూపాయలు చెల్లిస్తామని. చెర్రీ 170 రూపాయలు చెల్లిస్తామని రోపేస్తా 100 రూపాయలు చెల్లిస్తామని కాఫీ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అరకు కాఫీని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాత్ర ఎంతో ఉందని భవిష్యత్తులో కాఫీ రైతులు పెరగాలని అందరూ కాఫీని వేసుకోవాలని కాఫీ రైతుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని దళారి వ్యక్తులకు రైతులు మోసపోవద్దని దళారులు కాఫీ రైతులకు మోసం చేస్తే ఉపేక్షించేది లేదని 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోలు ధ్యాయంగా పనిచేస్తున్నామని జీసిసి ఉద్యోగస్తులు కాఫీ రైతుల ఇంటికి వెళ్లి కొనుగోలు చేయాలని మీపై రైతులకు నమ్మకం రావాలని కాఫీ అధిక కొనుగోలు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అలాగే జీసిసి అధికారులకు ప్రతి కాఫీ రైతుకు మన మద్దతు ధర తెలిసేలా ప్రతి గ్రామంలో అవగాహన సదస్సు లు ఎర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జీసిసి ఆఫీస్ నుండి కాఫీ శ్రీనివాస్ జీసిసి సిబ్బంది అలాగే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇంచార్జీలు నిర్మల జోగులు యూనిట్ ఇంచార్జీలు లక్ష్మణరావు నరేంద్ర దొన్ను టీడీపీ నాయకులు శివ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పాఠశాల నుండి విద్యార్థులు తరలివెళ్ళిన ఘటనపై స్పందించని అధికారులు

- గజపతినగరం నుండి రో అప్ అండ్ డౌన్ చేస్తున్న ప్రిన్సిపాల్
- అర్థరాత్రిపూట అనుమతి లేకుండా పిల్లలు బయటికివెళ్లడం నేరం కాదా?

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలోనేకాక ఉత్తరాంధ్రలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన సీతానగరం మండలం జోగంపేట గ్రామంలో ప్రతిభ (స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్) పాఠశాల నుండి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల అనుమతి లేకుండా 40 మంది విద్యార్థులు వెళ్లిపోయిన తమకు సంబంధం లేదన్నట్లు ప్రిన్సిపాల్, సిబ్బంది వ్యవహరించడం స్పష్టంగా కనిపిస్తుంది. ఐటిడి వ్యవస్థాపకులు రామయ్య సలహాతో జోగంపేటలో ప్రతిభ కళాశాలను స్థాపించిన తర్వాత ఎంతోమంది గిరిజన విద్యార్థులను ఉన్నత రంగాలలో తీర్చిదిద్దిన ఘనత ఈ పాఠశాలకు దక్కింది. ఇక్కడ ఎస్టీ విద్యార్థులు తప్ప మిగిలిన కులాలకు అనుమతి లేదు. అర్హత పరీక్ష నిర్వహించి ఎనిమిదవ తరగతి నుండి ఏడు జిల్లాలకు చెందిన గిరిజన విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి గూర్చి రావడం గమనార్హం. గడచిన మూడేళ్లుగా ప్రతిభ మసకబారిందని స్పష్టంగా ప్రస్తుత ప్రిన్సిపాల్ విధానంతో చదువు పూర్తిగా కింద ప్రిన్సిపాల్ స్థానికంగా లేకపోవడంతో ఆయన ప్రతిరోజు విజయవాడ పాసింజర్ ట్రైన్‌కు వచ్చి ట్రైన్‌కు వెళ్లడం అందరికీ దీంతో పనిచేసే ఉపాధ్యాయులు కూడా వారి సొంత జ్ఞాపకాలకు గత నెల రోజులుగా ఇక్కడ పనిచేసే పదిమంది ఉపాధ్యాయుల వరకు పార్వతీపురంలో సమ్మెలో పాల్గొనడం వలన పాఠాలు దీనికి తోడు క్రిస్మస్ పండుగ రావడం, పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువమంది సమ్మెలో ఉండటంవలన తరగతులు జరగడంలేదని ఉద్దేశంతో మూడు రోజులక్రితం అర్ధరాత్రి పూట 45 మంది నుండి 50మంది వరకు పిల్లలు వెళ్లిపోవడం గమనార్హం. అర్ధరాత్రి పూట వెళ్లిన గిరిజన విద్యార్థులు స్వస్థలాలకు వెళ్లారా లేదా అనేది కూడా స్పష్టంగా తెలియలేదు. తమను పట్టించుకునే నాధుడు లేకపోవడం వలన వారంతా ఒకసారిగా అర్ధరాత్రిపూట వెళ్లారని తోటి విద్యార్థులు పాఠాలు చెప్పడం లేదని దీంతో ఇక్కడ ఉండే కన్నా ఇళ్లకు వెళ్లడం మేలని చాలామంది పిల్లలు వెళ్లిపోయినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా దీనిపై శాఖాపరమైన విచారణ చేసి దీనికి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వసతి గృహం నుండి ఒక్క విద్యార్థి అనుమతి లేకుండా బయటకు వెళితే చర్యలు తీసుకుంటున్న నేటి సమయంలో 40 మందికి పైగా విద్యార్థులు ఒకేసారి రాత్రిపూట వెళ్లిపోవడంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారంతా ప్రశ్నిస్తున్నారు.

మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి వంద పడకల ఆసుపత్రి

- సాలూరులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం నాకల
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : సాలూరులో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు నా కల అని, పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మరో మూడు నెలల్లో వంద పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. శనివారం సాలూరు పట్టణంలో శరవేగంతో జరుగుతున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2019లో ఎమ్మెల్సీగా, టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేసిందన్నారు. 2019లో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. గిరిజన, పేద ప్రజల చిరకాల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణమని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆపద వస్తే సాలూరులో ముప్పై పడకల ఆసుపత్రి మాత్రమే ఉందని, అత్యవసర పరిస్థితులలో విజయనగరం, విశాఖపట్నం పెద్ద ఆసుపత్రులకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. మార్గమధ్యలో పెషేంట్లు మరణించారనే వార్త తెలిసినప్పుడు చాలా బాధగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ తక్షణమే నాలుగు కోట్ల రూపాయల నిధులు ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. వంద పడకల ఆసుపత్రి పనులను శరవేగంతో పున:ప్రారంభించడం జరిగిందని వివరించారు. రాబోయే మూడు నెలల్లో వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తిచేసి సాలూరు ప్రజలకు అంకితమిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా ముఖ్యమంత్రి పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం సకాలంలో అందాలని నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సమైక్యంగా ఆసుపత్రి నిర్మాణంలో పాలుపంచుకోవాలని మంత్రి కోరారు. గర్భిణీ స్త్రీల కోసం బర్త్ వెయిటింగ్ హాల్ ను ఏర్పాటు చేసి, డెలివరీ అయ్యే వరకు ఆసుపత్రిలోనే ఉంచి, పౌష్టిక ఆహారం అందించి, డెలివరీ అయిన తరువాత అంబులెన్సులో ఇంటికి పంపించడం జరుగుతుందని తెలిపారు. పేదలకు వైద్యంపై భరోసా కల్పించాలని సూచించారు. అంతకముందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. రూ.10.80 లక్షలతో నిర్మించిన గర్భిణీ స్త్రీల బర్త్ వెయిటింగ్ హాల్ ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మాది చిట్టి, ఆముదాల పరమేష్, పార్వతీపురం డిప్యూటీ డి.ఎమ్. హెచ్. ఓ డా.కె.వి.ఎస్ పద్మావతి,సాలూరు ప్రాంతీయ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎ.కె.రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఈవెంట్ పార్టీలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-పార్వతీపురం : నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండగలలో లిక్కర్‌తో పార్టీ జరుపుకొనేవారు ముందుగా ప్రొహిబిషన్ & ఎక్సైజ్‌శాఖ నుండి ఈవెంట్ పర్మిట్ అనుమతి తీసుకొనవలెనని ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు ఒకప్రకటనలో తెలిపారు. ఈవెంట్ పర్మిట్ కావలసిన వారు ముందుగా సంబంధిత ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ను సంప్రదించి వారి ద్వారా సంబంధిత జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ వారి నుండి నిబంధనల ప్రకారం ఈవెంట్ పర్మిట్ ను పొందవలెనని తెలిపారు. ఈవెంట్ పర్మిట్ లేకుండా లిక్కర్ సరఫరా చేసినచో మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినచో చట్టరీత్యా నేరమని, అట్టివారిపై, ఈవెంట్ నిర్వహించు యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని తెలిపారు.ఈవెంట్ పర్మిట్ కావలసిన వారు పార్వతీపురం మన్యం జిల్లాలోగల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారిని సంప్రదించవలసినదిగా కోరారు. మరిన్ని వివరాలకు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

సహకార సంఘాల సభ్యుల ఈకేవైసీ వేగవంతంగా పూర్తిచేయాలి

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామపంచాయతీలో సహకార సంఘాల సభ్యులకు సంబంధించి ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ పాండ్రంకి త్రివిక్రమరావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మలు తెలిపారు. శనివారంనాడు మండలంలోని పలు గ్రామ పంచాయతీలను వారి సందర్శించి ఈకేవైసీపై ఆరాతీశారు. సచివాలయ పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు దీనిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గ్రామపంచాయతీలో స్వమిత్వ కార్యక్రమాలను కూడా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణాలర్పించైనా కొండను కాపాడుకుంటాం : బడిదేవరకొండ పరిరక్షణ కమిటీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : బడిదేవరకొండ ప్రజలందరి అండదండని, అదే గిరిజన పేద ప్రజలకు జీవనాధారమని కొండ లైసెన్స్ రద్దుకై ప్రాణాలర్పించైన కొండను కాపాడుకుంటామని బడిదేవరకొండ పరిరక్షణ కమిటీ సభ్యులు, సమావేశంలో పాల్గొన్న గిరిజనులు, ప్రజలు ముక్తకంఠంతో నినదించారు.శనివారం పార్వతీపురం మండలం, గంగాపురం పంచాయతీ, కోరి గ్రామం వద్ద బడిదేవరకొండ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొండ గ్రనేట్ లైసెన్స్ రద్దుకై విస్తృత ప్రజా సమావేశం నిర్వహించారు. మొదటగా తానవలస గ్రామం నుండి కోరి గ్రామం వరకు గిరిజనులందరూ సుమారుగా మూడు కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బొత్స నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనునాయుడు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, ఐర్ల రాష్ట్ర నాయకులు పి.సంగం, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బంటు దాసు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పాలమిట్ట రాము తదితరులు మాట్లాడుతూ బడిదేవరకొండ తవ్వకాలలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా క్వారీ పనులు చేపడుతున్నారని, దీన్ని ప్రజలందరూ ఎదుర్కోవడం ద్వారానే కొండను కాపాడుకోగలమని నాయకులు అన్నారు. రెవెన్యూ, ఫారెస్ట్ ఉమ్మడీ సర్వేలో అది రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోనే ఉందని హైలెవల్ కమిటీ నిర్ధారించిన తరువాత ఇచ్చిన లైసెన్స్ ప్రభుత్వమే రద్దు చేసిందని, ఇపుడు అది గయ్యాలి కొండగా తప్పుడు రాతలు చేసి ప్రజలకు గిరిజనులకు మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అంగీకారంతో లైసెన్స్ పునరుద్ధరించ వచ్చని హై కోర్టు తీర్పులో ఉందని, మరి ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు తెలియ చేయకుండానే లైసెన్స్ ఎలా పునరుద్ధరించారని మండిపడ్డారు. గ్రానైట్ లైసెన్స్ ఇచ్చిన కొండపైనే 20 ఏళ్ల క్రితమే గిరిజనులకు రెవెన్యూ, ఫారెస్ట్ రెండు డిపార్ట్మెంట్లు కలిసి పోడుపట్టాలు ఇచ్చాయని, ఒకే చోట ఒకరికి పట్టా ఇంకొకరికి గ్రానైట్ లైసెన్స్ ఎలా ఇచ్చారని, ఇదేమి చోద్యమని అడిగినా రెండు డిపార్టుమెంటు సమాధానం చెప్పకపోవడం దుర్మార్గమన్నారు. ఈ చర్యలను పరిరక్షణ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి బడిదేవరకొండ తవ్వకాలకు ఇచ్చిన లైసెన్సులను రద్దు చేయాలని, అనుమతులు జారీ చేసిన వెంకటరెడ్డిని సస్పెండ్ చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తొక్కుడువలస, తానవలస, సంగంవలస, కోరి, గంగాపురం, రావికోన, ఎమ్మార్ నగర్ గ్రామాల నుండి యువతీ యువకులు, గిరిజనులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరు పరిశీలన

విశాలాంధ్ర-బెలగాం : గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరును వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు పరిశీలించారు. ఈ మేరకు గరుగుబిల్లి మండలం తోటపల్లి, సంతోషపురం గ్రామాలను శనివారం సందర్శించారు. అక్కడ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. పలు ఆరోగ్య కార్యక్రమాల, వైద్య పరీక్షల రికార్డులు పరిశీలించారు. గర్భిణీలు నమోదు సత్వరమే జరుగుతుందా, హైరిస్క్ సమస్యలు గుర్తించడం, సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, రక్తహీనతగా ఉన్నవారిని గుర్తించడం, టీకా కార్యక్రమం నిర్వహణ, మాతాశిశు ఆరోగ్య పర్యవేక్షణ తీరు, క్షయ, లెప్రసీ వ్యాధుల గుర్తింపు, ఎన్సిడి సర్వే, దీర్ఘకాలిక వ్యాధుల పర్యవేక్షణ తదితర కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ఏమేరకు అమలుచేస్తున్నారు. ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. ఎనీమియా ఏక్షన్ కమిటీలు పక్కాగా నిర్వహించి రక్తహీనత నివారణకు కార్యాచరణ చేపట్టాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ వివరాలపై అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన విద్యార్థులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. పాఠశాలలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు (నీలం రంగు) లభ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యాలయ స్టాటిస్టికల్ అధికారి శంకర్, వైద్య సిబ్బంది యశోద, కళావతి, కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటని నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సుండి సంజీవ్ మాస్టర్ అన్నారు.భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గవర్నర్ నుంచి ప్రధాని వరకు దేశానికి విశిష్ట సేవలను అందించడమే కాకుండా భారతదేశం రెండు పర్యాయాలు 1991 & 2008లో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోగా ఆయన తీసుకువచ్చిన అనేక ఆర్థిక సంస్కరణలు అమలు ఫలితం ఈ దేశానికి ఆర్థిక స్వేచ్ఛతో పాటు వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తుది శ్వాస విడిచారన్న వార్త హృదయాన్ని కలచి వేసిందన్నారు.

శ్రీమజ్జిగైరమ్మతల్లిని దర్శించుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉత్తరాంధ్ర ప్రజలు ఎక్కువగా ఆరాధించే స్త్రీశక్తి రాయగడ శ్రీమజ్జిగైరమ్మతల్లిని బొబ్బిలి యువరాజు, బొబ్బిలిఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబీనాయన) శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆయనకు దుస్సాలువా కప్పి శ్రీమజ్జి గౌరమ్మతల్లి ప్రసాదాన్ని, రక్షను, కుంకుమను అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు మంచిజరగాలని మొక్కు కున్నట్లు బేబినాయన తెలిపారు. ఆయనతోపాటు బిజెపి విజయనగరం జిల్లాఅధ్యక్షులు మరిశర్ల రామారావు పాల్గొన్నారు.

గోశాలల నిర్మాణాలను ఎంపీడీఓ పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని జానుమల్లువలస, దయానిధిపురం గ్రామాల్లో గోశాలల నిర్మాణాలను ఎంపీడీవో త్రివిక్రమరావు ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. నిర్మాణాలు పూర్తి చేసిన వారికి పూర్తిస్థాయిలో బిల్లులు కూడా చెల్లించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ,సర్పంచులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వ్యర్థాల సేకరణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పురపాలక సంఘ పరిధిలో గల బల్క్ వేస్ట్ అనగా కోడి మాంసం, మేక మాంసం, చేపలు మొదలగు షాపుల నుండి వచ్చిన వ్యర్థాలను డంపింగ్ యార్డు కు తరలించకుండా సోలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నియమాలు-2016 ప్రకారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, వడ్డేశ్వరం వారి ఆదేశాల మేరకు తెలిపిన వ్యర్థాలను సేకరించి తరలించుకుగాను మున్సిపల్ ఖజానాకు నెలకు రూ.25,000/-లు చొప్పున్న యూజర్ చార్జీలు చెల్లింపు చేయుటకుగాను ఆశక్తి ఉన్నవారు ఈనెల 30వ తేదీ సోమవారం 12 గంటల లోపల పార్వతీపురం పురపాలక సంఘ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసరాజు తెలిపారు. అదేరోజు సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు జరగబోవు బహిరంగ వేలంలో పాల్గొనగలరని కోరారు.పూర్తి వివరాల నిమిత్తం కార్యాలయం పనివేళలలో సంప్రదించ గలరన్నారు.

మురుగునీరు తొలగించాలి : మండల జనసేన అధ్యక్షుడు సిద్దు

విశాలంధ్ర-గంగవరం : స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాతశాల ముందు ఉన్న చెరువులో వ్యర్థాలు పెరిగిపోవడంతో మురుగునీరు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కే సిద్దు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆశ్రమ పాతశాల ముందు ఉన్న చెరువులో మురుగునీరు పేరుకుపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉందని దీంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆయన అన్నారు. చెరువులో మురుగునీరు, వ్యర్థాలు బయటికి పోయే అవకాశం లేకపోవడంతో చెరువు వెంబడి వెళ్లే ప్రయాణికులు, పాదచారులు చెడు వాసన భరించలేకపోతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో వ్యర్థాలు, మురికినీరు బయటకు పోయే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

గుండెపోటుతో ఆర్.పి. మృతి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లో రిసోర్స్ పర్సన్ గా విధులు నిర్వహిస్తున్న మరడాన జయలక్ష్మి(29) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. పేద ప్రజలకు చిత్త శుద్ధితో సేవలందించే జయలక్ష్మి మరణం బాధాకరమని, ఆమె కుటుంబం పేదరికంలో ఉందని ఆ కుటుంబానికి ఆసరాగా ఉన్న జయలక్ష్మి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని సహచర ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.మృతి చెందిన జయలక్ష్మి కుటుంబానికి మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసరాజు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సి.యం.యం, సి ఓ లు, ఆర్ పి లు, మహిళా పొదుపు సంఘం సభ్యులు కార్యాలయ సిబ్బంది ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

భూములు మావి... ఉపాధి అవకాశాలు మరొకరికా...

న్యాయంపై భూమి దాతలు ఆందోళన

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి భూములు మేము ఇస్తే ఉపాధి అవకాశాలు వేరే మండలం వారికి కల్పించడం సరికాదని స్థానిక సొంత వలస గ్రామం భూమి దాత బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దుంబ్రిగూడ మండల కేంద్రంలోని నిర్మాణం జరుగుతున్న ఏకలవ్య పాఠశాలకు సంబంధించి భూమి దాతలు నిర్మాణం జరుగుతున్న పాఠశాల ప్రాంగణంలో ఆందోళన ఈ సందర్భంగా శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. 2015 సంవత్సరంలో ఏకలవ్య పాఠశాల మండలంలోని మంజూరయింది. నిర్మాణానికి ప్రభుత్వ స్థలము లేక నాలుగు కుటుంబాలకు సంబంధించిన పట్టా భూములను నిర్మాణానికి అంగీకరిస్తే పాఠశాలలో ఉపాధి ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని అప్పటి ఐటీడీఏ పీవో బాలాజీ స్థానిక ప్రజాప్రతినిధులతో రాతపూర్వకమైన ఒప్పందాలు జరిగిందని వారు తెలిపారు. అయితే పాఠశాల నిర్మాణం పూర్తి దశలో ఉండడంతో అరకు లోయ లో కొనసాగుతున్న ఏకలవ్య పాఠశాలను వచ్చే సంక్రాంతి కల్లా దుంబ్రిగూడ మండలంలో పాఠశాలను తరలించే విషయాన్ని తెలుసుకున్న మేము శుక్రవారం పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి జిల్లా కలెక్టర్ దృష్టికి భూములు ఇచ్చాం. ఉపాధి అవకాశాలు కల్పించాలని విన్నవించగా పాఠశాలకు సంబంధించి ఎనిమిది మంది భూమి దాతలకు ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరిగిందనడంతో ఒక్కసారిగా కంగుతున్న మేము పాఠశాల నిర్మాణం జరుగుతున్న ప్రాంగణంలో ఆందోళన చేపట్టడం జరుగుతుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఐటీడీఏ అధికార యంత్రాంగం స్పందించి భూమి దాతలైన నాలుగు కుటుంబాలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో తమ కుటుంబ సభ్యులతో ఏకలవ్య పాఠశాల నిర్మాణం జరుగుతున్న ప్రాంగణంలో ఆందోళన మరింత దృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల చైర్మన్ కామేశ్వరరావు, భవిత పొలిటికల్ చీఫ్ టీ .రామదాసు కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు టీ. విశ్వనాథం, స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే .పరశురాం, వైసీపీ సీనియర్ నాయకులు జి.మధుర రావు బాధిత కుటుంభకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతల్లారా... మా పొట్టలు కొట్టొద్దు

వాలంటీర్లు ర్యాలీ, బిక్షాటన, ఎంపిడివోకు వినతి

విశాలాంధ్ర-జి.మాడుగుల : గ్రామ వాలంటీర్‌లను విధుల్లో తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామ వాలంటీర్ యూనియన్ (సిఐటీయు) చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు విజయవంతంగ కొన సాగింది. రెండో రోజు దీక్ష సిభిరం నుండి మండలపరిషత్ కార్యలయంవరకు ర్యాలీ చేసి తమకు విధుల్లోతీసుకొని కూటమి ప్రభుత్వం న్యాయం చేయలని మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేసారు. అనంతరం మండల కేంద్రం లో భారిఎత్తున ర్యాలీ నిర్వహించి తమ ఆవేధన ప్రభుత్వానికి తెలిసేల ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని, తక్షణమే విధుల్లో కి తీసుకోవాలని, కూటమి నేతల్లార మాపొట్టలు కొట్టొద్దు అంటు నినాదాలు చేసారు. అనంతరం వ్యాపారస్తులవద్ద భిక్షటన చేసి నిరసన తెలిపారు. అనంతరం వాలంటీర్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్షులు టి.శోభన్ బాబు గత ప్రభుత్వం వాలంటీర్లను ఉద్యోగ భద్రత కల్పించక పోవడంతోనే నేడు వాలంటీర్లంతా రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామి విస్మరించి విధుల్లో తీసుకోకుండా అన్యాయం చేస్తే సహించబోమన్నారు. ఉగాది పండగ రోజున నేటి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ /వార్డు వాంటీర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ మేము అధికారం లోకి వచ్చాక వాలంటీర్లకు వేతనం పదివేలు రూపాయలు చెల్లిస్తామని, నైపుణ్యం పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిఉన్నా కూటమి ప్రభుత్వ నేతలు వాలంటీర్ లకు రాజకీయ రంగు పులిమి ముఖ్యమంత్రి కు లేఖలు వ్రాయడం ఒత్తిడి తేవడంతోనే వాలంటీర్ లను విధుల్లో తీసుకోలేదన్నారు. ఆందోళన లు చేస్తున్న కనీసం స్పందించడం లేదన్నారు. కూటమి నేతల కుట్రలు నిశితంగా గమనిస్తున్నామన్నారు. ఇంతటితో కూటమి ప్రభుత్వం తమను న్యాయం చేయకుండా కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని భవిష్యత్ లో భారీ పోరాటాలకు సన్నద్దం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దీనబంధు, వైసిపి నేతలు మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు ఎస్ రామక్రిష్ణ సర్పంచ్ కె రాంబాబు ఎంపిటిసి సన్యాసి దొర సిపిఎం నేత శంఖయ్యా పాల్గొని మద్దతు తెలిపారు. వాలంటీర్ యూనియన్ మండల కార్యధర్శి సీదరి చిన్నారావు నాయకులు తిరుపతిరావు చంటిబాబు కొండబాబు వెంకట్ రఘురామచారి అప్పారావు సింహాచలం సతీష్ దేవుడమ్మ రాధమ్మ చిన్నబ్బాయి పెద్ద ఎత్తున వాంటీర్లు పాల్గొన్నారు.

ఐసీడిఎస్ ప్రాజెక్టు మండలస్థాయి కిషోర్ వికాసం శిక్షణ

విశాలాంధ్ర-సీతంపేట : పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఐసీడిఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సీతంపేట మండలం సామాజిక భవనంలో కిశోరి వికాసంపై ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను మండలస్థాయిలో నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతంపేట మండల అభివృద్ధి అధికారి కె.గీతాంజలి మాట్లాడుతూ మండలస్థాయి కిషోర్ వికాసం శిక్షణలో భాగంగా ఈరోజు వివిధ శాఖలో సంబంధించిన అధికారులు అందరికీ శిక్షణ తీసుకొని గ్రామస్థాయిలో కూడా శిక్షణ ఇవ్వాలని కోరారు, ఏజెన్సీలో ఐసిడిఎస్ ద్వారా 18 సంవత్సరాల లోపు బాలికలకు చదువుపై దృష్టి పెట్టే విధంగా ఎక్కడికక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేసుకోకూడదని ప్రతి ఆడపిల్లలకు తెలియజేయాలని తెలిపారు. ఆడపిల్లలు మంచి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని ఆడపిల్లలకు అవగాహన కల్పించాలని,ఏజెన్సీలో ఎక్కడైనా 18 సంవత్స రాలు వయసు నిండకుండా బాల్య వివాహాలు జరిగితే దగ్గర్లో ఉన్న సీతంపేట మండలం ఐసిడిఎస్ అధికారులకు గాని, పోలీస్ స్టేషన్లోలో పోలీసులకుగాని తెలియపరిచిన ఎడల బాల్యవివాహాలు నిర్మూలించవచ్చని జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి తెలిపారు. అనంతరం సీతంపేట ప్రాజెక్టు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ పీ.రంగలక్ష్మి మాట్లాడుతూ కిషోర్ వికాసం అంటే ఏమిటి దాని ప్రత్యేకతను, ఏవిధంగా మనం గ్రామస్థాయి రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ ఇస్తున్నామని అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కిషోరి వికాసం కార్యక్రమంపై 18 సంవత్సరాలలోపు వయసుగల బాలికలకు ఇక్కడకు శిక్షనకు వచ్చిన వారందరూ గ్రామస్థాయిలో బాలికలకు అవగా హన కల్పిం చాలని సిడిపిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ కిషోర్ ాలికలు హక్కులు, చైల్డ్ మ్యారేజ్ నివారణ, చెడు స్పర్శ, మంచి స్పర్శ, బాల సంరక్షణ విభాగం- లీగల్ కం ప్రొబిషన్ ఆఫీసర్ పారిసర్ల శ్రీధర్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం పౌష్టికాహారం పి.రాజశేఖర్ గ్రామస్థాయి చైల్డ్ మ్యారేజ్ నివారణ కమిటీలు విధులు గూర్చి మాట్లాడారు. ఈ కిషోర్ వికాసం శిక్షణలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు ఎస్ విషమ్మ, జి.గౌరీ ఎం.లావణ్య, జియో మునిసా బేగం మండలం ఎంపీడీవో, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర, వెలుగు ఏపీఎం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర, పోలీస్‌శాఖ వారు, మండలస్థాయి సచివాలయం మహిళ సంక్షేమ అధికారులు, ఎం.ఎస్.కె.లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, అధికారులు ఐసీడిఎస్, ఎడ్యుకేషన్, వైద్యశాఖ, డిఆర్‌డిఏ, స్వచ్ఛంద సంస్థ అప్పోల్డ్, జిల్లా సమన్వయకర్త పి రాజశేఖర్, సీతంపేట ప్రాజెక్టు బిపిసి స్వాతి, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వంతల మనోజ్ తేజ్ మరణం... ఎవరిదీ పాపం?

ఆదివాసీపార్టీ, ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు

విశాలాంధ్ర-కొయ్యూరు : కొయ్యూరు ఎపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వంతల మనోజ్ తేజ్ మరణం ఎవరిదీ పాపమని భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడుమరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్‌చైర్మన్ మొట్టడం రాజబాబు ప్రశ్నించారు. శనివారం కొయ్యూరు ఎపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వంతల మనోజ్ తేజ్ మరణం ఒక మిస్టరీగా ఉందని, డిసెంబర్ 13వ తేదీన తప్పిపోయాడని, పాఠశాల యాజమాన్యం చుట్టూ ప్రక్కల వెతకామని,23వ తారీఖున సాయంత్రం పాఠశాలకు కూత వేటు దూరంలోగల చెరువులో మనోజ్ శవమై కనిపించిందని పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు తెలిపారని అన్నారు.ఆదివాసి జెఏసి టీం శవం దొరికిన ప్రదేశానికి వెళ్లి చూడగా అది చెరువు కాదని,నీటి కుంటని,తల్లిదండ్రులు రాక ముందే శవాన్ని నర్సీపట్నం హస్పటల్ కు పంచనామా నిమిత్తం తరలించారని, మనోజ్‌ని ఎవరైనా కొట్టి చంపి, నీటి కుంటలో వేసారా? అనే అనుమానం కూడా ఉందని, ఏదిఏమైనా మనోజ్ మరణం మిస్టరీగా ఉందని మనోజ్ మరణం పై విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. పాఠశాలలో మొత్తం విద్యార్థులు 433 మంది ఉండగా, ప్రిన్సిపాల్‌తో సహా ఉపాధ్యాయులు 22 మందిలో 19 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులని, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు తమకు సిఆర్టిలుగా మార్చాలని పాడేరు దీక్ష శిబిరంలో నిరసన చేస్తున్నారని, ఉపాధ్యాయులు లేకపోవడంతో నెల రోజుల నుండి తరగతులు జరగడం లేదని, ఐదు రోజుల నుండి ఏకలవ్య పాఠశాల నుండి ఉపాధ్యాయులను తీసుకొచ్చి తరగతులు నిర్వహిస్తున్నారని, మరో వైపు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గరకొస్తున్నాయని, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థి మనోజ్ తప్పిపోయిన వెంటనే వెతకలేకపోయారని, మరోవైపు విద్యార్థులకు తరగతులు సరిగ్గా జరగక పోవడంతో చదువుకు,క్రమశిక్షణకు దూరమౌతు న్నారని, అన్నారు.మరో వైపు అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు 43 రోజుల నుండి నిరసన చేస్తుంటే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కానీ, డిప్యూటీ సీఎం కానీ ముఖ్యమంత్రి కానీ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కానీ స్పందించడం లేదని మరోవైపు ఆదివాసి విద్యార్థి వంతల మనోజ్ తేజ్ మరణించి వారం రోజులు అవుతున్నా ఏ ఒక్క అధికారి పాఠశాలను సందర్శించలేదన్నారు. ఆదివాసీలనే వివక్ష చూపుతున్నా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర, జిల్లా నాయకులు శ్యామల వరలక్ష్మి,పాడి లోవరాజు, మాకాడ బూరుగులయ్య, బూరుగుల వెంకట్రావు, రీమెల పాలు, లకే రామచంద్రుడు, కొర్రు బాబురావు, లోత పద్మ శ్రీను, అశోక్ లాల్, వంజరి శంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర సమరయోధుడు అల్లూరి నడియాడిన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

కేంద్ర ట్రైబల్ కల్చర్ జాయింట్ సెక్రటరీ ఉమా నందూరి

విశాలాంధ్ర-కొయ్యూరు: స్వతంత్ర సమరయోధులు గిరిజన ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన అన్ని స్మారక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కేంద్ర ట్రైబల్ కల్చర్ జాయింట్ సెక్రెటరీ ఉమా నందూరి అన్నారు. ముందుగా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం అల్లూరి సీతారామరాజు నందనవనములో అల్లూరి, గంటం దొర సమాధులను సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లూరి నడియాడిన మంప, రాజేంద్రపాలెం, కృష్ణా దేవి పేట ప్రాంతాలను అన్ని విధాల మౌలిక వసతులతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు పార్కు ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ నూతన భవనాలు సమాధులు ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కొయ్యూరు మండలం బట్ట పనుకుల పంచాయతీ లంక వీధి గ్రామంలో లో క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో గంటం దొర వారసులు 11 మందికి నూతన హంగులతో నిర్మిస్తున్న గృహాలను సందర్శించి గృహ లబ్ధిదారులతో ముచ్చటించారు. అతి త్వరలోనే ఈ భవనాలు ప్రారంభించడం జరుగుతుందని అని తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు పట్టుబడిన చంపబడిన ప్రాంతాలు అయిన మంప, రాజేంద్రపాలెం ప్రాంతాల్లో కూడా పర్యటించారు..ఈ కార్యక్రమంలో క్షత్రియ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల కార్యదర్శి నడింపల్లి శ్రీనురాజు, రాష్ట్ర అధ్యక్షుడు పి.రఘు, మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ఎన్ రాజు, రాజా సాగి చంటి, రాధాకృష్ణరాజు, దంతులూరి సుబ్రహ్మణ్యం రాజు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, కొయ్యూరు తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవాలి

వాలంటీర్ల రిలే దీక్షలో జడ్పిటిసి, ఎంపీపీలు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు వాలంటీర్లకు ఇచ్చిన హామీను తక్షణమే నెరవేర్చాలని స్థానిక ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పిటిసి జానకమ్మలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వాలంటీర్లుకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలుపరచాలని డిమాండ్ చేస్తూ శనివారం రిలే దీక్షలను చేపట్టారు. ఈ దీక్షకు సంఘీభావం తెలుపుతూ స్థానిక ఎంపీపీ జడ్పీటీసీలు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే వాలంటీర్లకు పదివేల రూపాయలు వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. తీరా అధికారంలో వచ్చాక వాలంటీర్లను రోడ్డుపాలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం యోచించడం సమంజసం కాదని వారు చెప్పారు. తక్షణమే వాలంటీర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వ నెరవేర్చాలని లేనిపక్షంలో మరింత ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు పంచాయతీలు ఎంపీటీసీలు సర్పంచులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచనల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని పెద్దమట్టపల్లి పంచాయితీ బురుగువాడ గ్రామంలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం 1గంటవరకు తమ్మయిపేట గ్రామం లో మధ్యహ్నం 2: 00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు లో రెండు గ్రామాలలో జరిగిన రెవెన్యూ భూమి పట్టాల లో పేర్లు మార్పులు చేర్పులు చేయటం గురించి 20 సం॥ రాల పై నుండి సా గుసేస్తున్న అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయుట, కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డులు గురించి అటవీ హక్కుల భూమి పట్టాల సమస్యలు, మరణ ధ్రువీకరణ గురించి, ఎఫ్ఎంసి సర్టిఫికెట్స్ సమస్యల గురించి గ్రామ సభలో తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మడకం రామకృష్ణ ,తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు , రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు పారిశుద్ధ్య డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ స్వచ్ఛంద సంస్థ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జయలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సాయమందించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లో ఆర్.పి గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురై మరణించిన మరడాన జయలక్ష్మి(29) కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ, ట్రెజరర్ గొర్లి వెంకటరమణ డిమాండ్ చేశారు.శుక్రవారం రాత్రి పార్వతిపురం మున్సిపాలిటీ 22 వ వార్డు సారిక వీధికి చెందిన ఆర్పీ జయలక్ష్మి అనారోగ్యానికి గురై బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారని, ఈ విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు చిత్త శుద్ధితో సేవలందించే జయలక్ష్మి మరణం బాధాకరమని, ఆమె కుటుంబం పేదరికంలో ఉందని ఆ కుటుంబానికి ఆసరాగా ఉన్న జయలక్ష్మి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత ఐదు నెలలుగా జీతాలు అందగా ఆర్పీ లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అందులో భాగంగానే జయలక్ష్మి కూడా ఆర్థిక సమస్యలతో మానసిక వేదనకు గురై అనారోగ్యం పాలై మరణించిందని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రభుత్వ పథకాలు, సంస్థలలో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులకు, ఉద్యోగులకు ప్రతినెలా సక్రమంగా జీతాలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని యెడల ఇలాంటి అనేక ఆందోళనకర పరిస్థితులు కార్మికులు, చిరుద్యోగులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.మరణించిన ఆర్పీ జయలక్ష్మి కుటుంబానికి మెప్మా అధికారులు తక్షణమే ఆర్థిక సహాయం అందచేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వేదాంత విద్యార్థులను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన విద్యార్థులలో నైపుణ్యాని వెలికి తీయడానికి సుమారంగా 20 సంవత్సరాలు ఐఐటి & నీట్ మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీలలో అనుభవం కలిగిన అధ్యాపకులచే విలువలతో కూడిన విద్యను భోదించడానికి 2020లో పార్వతీపురం చర్చివీదిలో స్థాపించబడిన విద్యాసంస్థ వేదాంత జూనియర్ కాలేజ్. నాటి నుండి నేటి వరకు వరుసగా 3 విద్యా సంవత్సరాలలో జాతీయ స్తాయి ర్యాంకులతో ఐఐటి & నీట్ లలో సీట్లు సాదించిన విద్యార్థులు టి. సుజిత్ కుమార్, పి. హరిప్రియదర్శిని టి. సందీప్, కెవివి ప్రతాప్ రాజు, ఆర్. కళ్యాణ్ మరియు శ్రీహరి. వీరితో పాటు సుమారుగా 300 మంది విద్యార్థులు పైగా రాష్ట్రస్థాయి ఈఎపిసెట్ ఇంజనీరింగ్ మరియు ఫార్మసీలలో సీట్లు సాధించారు. జాతీయ స్థాయి ర్యాంకులతో ఐఐటి- భువనేశ్వర్, ఐఐటి - రోపార్, ఎన్ఐటి-కురుక్షేత్ర, ఎన్ఐటి-పాండిచ్చేరి ఎన్ఐటి-ఎపి నీట్‌లలో సీట్లు సాధించిన విద్యార్థులను పార్వతీపురం మన్యం జిల్లా కలక్టర్ శ్యామ్ ప్రసాద్ తన ఛాంబర్‌లో విద్యార్థులకు గ్రూపు సర్వీసులలో విజయం సాధించటానికి కొన్ని మెలుకువలను తెలియజేసి వారిని అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వేదాంత జూనియర్ కాలేజ్ చీఫ్ మెంటర్ డా.పెంట అప్పారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా బోర్ల నిర్మాణం

ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా అవసరమైన ప్రతి చోట బోర్లు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. స్థానిక పంచాయతీ కేంద్రంలోని చెత్త నుండి సంపద కేంద్రం (డంపింగ్ యార్డ్) వద్ద స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతతో కలసి ఆమె బోరు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా అటు జిల్లా పరిషత్ ఇటు మండల పరిషత్ నిధులనుంచి సుమారు 26 బోర్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటికే జడ్పిటిసి నిధుల నుంచి మంజూరైన బోర్ల నిర్మాణం పూర్తి అయిందని, అదేక్రమంలో ఎంపీపీ నిధులతో మంజూరైన 10 బోర్ల నిర్మాణాన్ని ఒక్కొక్కటిగా అవసరమైన చోట గుర్తించి వేయించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర వసతిగృహం వద్ద నేడు (శనివారం) స్థానిక చెత్త నుండి సంపద కేంద్రం (డంపింగ్ యార్డ్) వద్ద బోర్లు వేయడం జరిగిందన్నారు. బోర్లను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ అడిగిన వెంటనే అవసరాన్ని గుర్తించి చెత్త నుండి సంపద కేంద్రం వద్ద బోర్ మంజూరు చేసిన ఎంపీపీ అనూష దేవికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గుమస్తా అంబేద్కర్, వైకాపా నాయకుడు మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ తనిఖీ

డి.ఎం.అండ్.హెచ్.ఓ. పద్మావతి

విశాలాంధ్ర-పాచిపెంట : మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఓ పద్మావతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వైద్యాధికారి రవిచంద్ర తో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు గురించి అడిగి తెలుసుకున్నారు అదే విధంగా గర్భిణీ స్త్రీలలో రక్తహీనత గురించి ఆరా తీశారు. అలాగే మందులు స్టాక్ రూము మరియు రోగులు వార్డును అలాగే ల్యాబ్ ను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు పట్టిక మరియు రోగుల ఓపి రిజిస్టర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన హెచ్. వి. వై పద్మావతిని గత కొన్ని నెలలుగా జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయంలో డిప్యూషన్ నియమించడం వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని భారం పెరుగుతుందని అడిగిన విలేకరుల ప్రశ్నకు డిప్యూటీ డిఎంహెచ్వో పరిశీలించి మరల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వచ్చే విధంగా ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్య పరిష్కరిస్తారని ఆమె ఆమె విలేకరుకు తెలిపారు .

రక్తహీనతను అధిగమించండి

విశాలాంధ్ర-వీరఘట్టం : కలెక్టర్ ఆదేశాల ప్రకారం రక్తహీనత నివారణ కమిటీలు(ఎనీమియా యాక్షన్ కమిటీ) మండల స్థాయి సమావేశము శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. చిన్నారులు, కిషోర బాలికలు గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లేకుండా చేయుటకు గాను గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నివారణ చర్యలు తీసుకోవడానికి సూచనలు చేయడం జరిగింది.ప్రభుత్వం ద్వారా అందించే పోషకాహారము మరియు మందులతో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా కూడా పోషకాహారాన్ని పంపిణీ చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించడం జరుగుతుందని సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వెంకటరమణ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఏపీవో,ఏపీఎం,మొదలగు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అప్పుడు పెంచి ఇప్పుడు ధర్నాలా?

- నియోజకవర్గ ప్రతిపక్ష నాయకులపై రాయుడు మండిపాటు
- వైసిపి హయాంలో భారీగా పెంచిన విద్యుత్తు ధరలపై వాళ్లే ధర్నాలు చేయడం సిగ్గుచేటు

విశాలాంధ్ర-దేవీపట్నం : మాజీ సీఎం జగన్ తన ప్రభుత్వ హయాంలో భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలపైనే తన కార్యకర్తలు నాయకులతో ధర్నా చేయించాలని చూడటం, రంపచోడవరం విద్యుత్ శాఖ డిఈ కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ధర్నాలు చేయడం చాలా హేళనమైన చర్య అని దేవీపట్నం జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వంలో 17 వేల కోట్లు ప్రజల నుంచి వసూలు చేయాలని ప్రతిపాదించి ఇప్పుడు వాటి పైనే ధర్నా చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపునివ్వడం తుగ్లక్ చర్య కాదా అని ప్రశ్నించారు. 2019లో వైకాపా అదిష్టానం చేపట్టే వాటికి రాష్ట్రంలో మిగిలు విద్యుత్ ఉంది అధికారంలోకి వచ్చిన వెంటనే తెదేపా ప్రభుత్వం వివిధ సంస్థలతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను జగన్ సర్కార్ రద్దు చేసింది జగన్ నిర్వాకంతో సుమారు పదివేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రాష్ట్రం కోల్పోయిందని విమర్శించారు.

అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేయలేరా? ఏపీ జెన్కో థర్మల్ ప్లాంట్ జగన్ హయాంలో నిర్వీర్య మయ్యాయని రాయుడు పేర్కొన్నారు. డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా పేరుతో విజయసాయిరెడ్డి అండ్ కో నుంచి అధిక ధరకు విద్యుత్తు కొనుగోలు చేసి రాష్ట్ర విద్యుత్ రంగంపై ఆర్థిక భారాన్ని మోపారు. జగన్ అవినీతి కక్ష సాధింపు చర్యల కారణంగానే ప్రభుత్వం ఇందన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారం పడుతుందని రాయుడు అన్నారు.

18568 కోట్లు అప్పు మీరు చేసింది కాదా? 2022-23,2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఎస్.సి.సి.ఏ మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతించాలని ఏపీఈపిఆర్సిని జగన్ కోరారని వంటిబాబు తెలిపారు. 2021-22 ఎఫ్ పి వి సి ఎ 38 వందల రూ 3082.99 కోట్ల ను గత ప్రభుత్వమే వసూలు వేసిందన్నారు. ఆ తర్వాత రెండేళ్ల ప్రతిపాదన ను ఏపీ ఈ ఆర్ సమర్పించిన ఎన్నికల దృష్టా నిలిచివేసింది. 2022-23 రూ. 6073 కోట్లు, 2023- 24 రూ.942 కోట్లు జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించినవే అని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి గొల్ల చంటిబాబు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం లో ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేసి విఫలం అయినట్లు గా భావిస్తామని, గత ప్రభుత్వంలో పదుల సంఖ్యలో కరెంటు చార్జీలు పెంచి, ఈరోజు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న కరెంట్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేయడం ఎంతవరకు సమంజనం అన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ చార్జీలు నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరలు, కరెంటు చార్జీలు నచ్చినట్టుగా పెంచుకొని ప్రజల వద్ద నుండి బిల్లుల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేసింది మీరు కాదా అని సూటిగా ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరుతో కోట్ల రూపాయలు మీ కార్యకర్తలు దోచుకున్నారని, సంక్షేమ పథకాలు మధ్యలోనే ఆపేసి పూర్తిగా బిల్లులు చేయించుకున్న ధాకలాలు అనేకం ఉన్నాయని రాయుడు ఎద్దేవ చేశారు. నిర్వాసిత మండలాలలో సుమారు 15 వేల కుటుంబాలను రోడ్డు పాలు చేసింది మీరు కాదా అని రాయుడు ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి నిర్వాసితులను నట్టేట ముంచింది మీరే అని, ఇచ్చిన హామీలపై ఒకసారి పునరాలోచన చేసుకోవాలని రాయుడు అన్నారు.ఇకనైనా నియోజకవర్గ అభివృద్ధి పై వీలైతే సలహాలు సూచనలు ఇవ్వాలనీ, నిరాధారణమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మికి పత్రిక ముఖంగా మండల అధ్యక్షుడు రాయుడు తెలియజేశారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి
- కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ హితబోధ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఎవరికీ అందని అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కెజిబివి నూతన అధ్యాపకులకు కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ హితబోధ చేసారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన 42 మంది భోధన, భోధనేతర సిబ్బందికి నియామక పత్రాలను కలెక్టర్ తన చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపికైన సిబ్బంది వారు పనిచేస్తున్న గ్రామాల్లోనే నివాసం ఉండాలని, అంకితభావంతో విద్యాబోధన గావించాలని సూచించారు. అనేక పాటశాలలలో విద్యార్థులకు కనీసం రాయటం చదవటం కూడా రాదనీ, అన్ని పాటశాలల్లో బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను గుర్తించడం జరిగిందని, అటువంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దాలని సూచించారు. కెజిబివి పాటశాలల్లో ఖాళీగా ఉన్న మూడు ప్రిన్సిపాల్ పోస్టులు, తెలుగు, ఇంగ్లిష్, లెక్కలు, పిఎస్, ఎన్ఎస్, సోషల్ విభాగాలలో ఖాళీగా ఉన్న 20 సిఆర్టి పోస్టులను,, ఇంగ్లిష్, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, సివిక్స్ విభాగాలలో ఖాళీగా ఉన్న 14 పోస్టులను, నాలుగు అకౌంటెంట్, ఒక వార్డెన్ పోస్టులను భర్తీ చేస్తూ అర్హత సాధించినవారికి నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా నియామకాలు చేపట్టడం జరిగిందని స్పష్టం చేసారు. ఉపాధ్యాయులలో నాయకత్వ లక్షణాలు మెరుగుకు అవసరమైన శిక్షణలు అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి జి.సూర్యకుమారి, నూతన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారాలు రూ.1,29,000 కోట్లు

- విద్యుత్ ఛార్జీల పెంపు పాపం.. జగన్ దే
- నువ్వే చార్జీలు పెంచి.. నువ్వే ధర్నాలు చేయడం కపట నాటకం కాదా..?
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిదారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ గత వైసిపి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్ర విభజన తర్వాత 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో 2014లో చంద్రబాబు పాలన ప్రారంభమయ్యింది. 2019లో టీడీపీ ప్రభుత్వం మిగులు విద్యుత్తు జగన్ రెడ్డి చేతిలో పెట్టడం జరిగింది. ్ర మిగులు విద్యుత్ పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలే కారణం. 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారు. జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగింది. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మె.వా ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారు. దీనివల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేది. ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని లాభపడి ఉండేది మనరాష్ట్రం. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737కోట్ల నష్టం జెన్‌కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం

ఉంది. నాణ్యమైన బొగ్గు తగినంత నిల్వ పెట్టుకోనందుకు విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్‌లను సకాలంలో ప్రారంభించలేదు. దీన్ని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్తు కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చింది. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడంవల్ల వేల కోట్ల నష్టం వచ్చింది అని గత వైసిపి ప్రభుత్వం పై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు మాజీ ఎంపీటీసీ దొన్ను క్లస్టర్ ఇంచార్జీ లు జోగులు నిర్మల యూనిట్ ఇంచార్జీలు లక్ష్మణరావు టీడీపీ నాయకులు జగన్ చిరంజీవి తదితరులు ఉన్నారు.

చిన్నపిల్లలకు కంటి పరీక్షలు నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డిఈఐసి)లో ఆర్‌ఓపి స్క్రీనింగ్ (రేటినోపతి ఆఫ్ ప్రీమెట్యూరిటీ) చిన్నపిల్లల్లో వచ్చే కంటి సమస్యల యొక్క పరీక్షలను జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రఘు, డిఈఐసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లలిత దుర్గ, పుష్పగిరి కంటి వైద్యులతో కలసి డిఈఐసి ఆప్తమిట్రిస్ట్ కె.స్వాతి 28 మంది చిన్నపిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. చికిత్సకు అవసరమైన చిన్నారి పిల్లలకు రెటీనా ఇంజక్షన్ లేదా లేజర్ చికిత్సలు నిర్వహించ బడునని తెలిపారు. జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం ఆఫీసర్ రఘుకుమార్ మాట్లాడుతూ చిన్నారి పిల్లల్లో కంటికి సంబంధించిన సమస్యలకు నెలకు రెండుసార్లు వైద్యపరీక్షలు పార్వతీపురం డిఈఐసి లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ ప్రోగ్రాంలో దంత వైద్యులు డాక్టర్ సౌజన్య, ఫిజియోథెరపిస్ట్, డాక్టర్.ఎద్దు లక్ష్మీనారాయణ, చైల్డ్ సైకాలజిస్ట్ ఎస్. ఉదయ్‌కుమార్, ఆప్తమిట్రిస్ట్ కె.స్వాతి, ఎర్లీ ఇంటర్వెనెనిస్ట్ జి.స్రవంతి, స్టాఫ్ నర్స్‌లు కె.లక్ష్మి, డి.మంగ, సోషల్ వర్కర్ అంజమ్మ, రేవతి, డిఈఐసి సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో జరిగే పోరు దీక్షకు తరలిరండి

అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ పిలుపు

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని జీఓ నెం. 77ను రద్దు చేయాలని ఈనెల 30న విజయవాడలో జరిగే పోరు దీక్షకు విద్యార్థినీ, విద్యార్థులు తరలిరావాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ప్రభుత్వాలపై ఆధారపడి చదువుకొంటున్నారనీ గత 5సంవత్సరాల నుంచి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల ఎంతోమంది గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేసి నిరుద్యోగులుగా మారిపోతున్నారని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు.ఈ సమస్యలు పరిష్కారం చేయాలనీ ఈ నెల 30న విజయవాడలో రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పోరు దీక్ష చేపడుతున్నారాని ఈ దీక్షకు ప్రతి ఒక్కరు తరలిరావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.కృష్ణారావు, సహాయ కార్యదర్శి జి.తనీష్, సౌజన్య, వి.దేవి, వి.సునీత, మంగ, చంటి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మాజీ ప్రధానమంత్రి మన్మోహనసింగ్ తీవ్ర అస్వస్థతకు గురై డిల్లిలో ఎయిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన లేనిలోటు తీర్చలేనిదని భారతదేశానికి రెండుసార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీవ్ర లోటని అన్నారు. ఆయన 1991 నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతూ 1998 నుండి 2004 వరకు ఆయన రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పని చేసారన్నారు. 2004 జనవరి ఎన్నికల అనంతరం మే నెల 2004 ప్రధాని పదవిని స్వీకరించారని, 2009 మే 22న రెండోసారి ప్రమాణం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో, సయ్యద్ సర్పరాజు, కడుపు (క్రాంతి) సత్యనారాయణ మాజీ జడ్పీటీసీ ముత్యాలరామారావు గారు,అండి మేని లీల కృష్ణ నాగేంద్ర ప్రసాద్,కుంజా రమేష్, మడకం జానయ్య, తెలం సాయిబాబు, కుంజా దుర్గ రావు, కారం దేవరాజు, కుంజ గాంధీ, ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్ల పోరాటంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దిగి రావాల్సిందే

వాలంటీర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : వాలంటీర్ల పోరాటంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దిగిరావలసిందేనని, ఇచ్చిన హామీ అమలు చేయవలసిందేనని, వాలంటీర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. చింతపల్లిలో గ్రామ వాలంటీర్లు చేపట్టిన దీక్షలు మూడవ రోజుకు చేరిన నేపథ్యంలో వాలంటీర్ల దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన వాలంటీర్లతో కలిసి మోకాళ్లపై నిలిచి అర్థనగ్న దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమిలోని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడటం దురదృష్టకరమన్నారు, ఏ ఓటర్లైతే ఓటు వేసి గెలిపించారో అదే ఓట్లు వేసి ఓడిస్తారన్న విషయాన్ని గమనించాలన్నారు. వాలంటీర్లకు 5 వేల రూపాయలు చాలదని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే,10 వేలు ఇస్తామన్నది చంద్రబాబు కాదా అని నిలదీశారు, ఉద్యోగ భద్రత, బకాయి పడ్డ ఏడు నెలల వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2 లక్షల 60 వేల మంది, ఏ పార్టీకి, ప్రభుత్వానికి బానిసలు కాదని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, వారు అప్పుజెప్పే పనులు చేయటమే వాలంటీర్ల కర్తవ్యమన్నారు. ప్రభుత్వం వాలంటీర్లపైన కక్ష సాధింపు ధరణితో ఉందని, వెనకకు తగ్గవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగుదేశం యువ అభిమానులు కూడా ఈ వాలంటీర్ల జాబితాలో ఒక భాగంగా ఉన్నారన్న విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు, కూటమి ప్రభుత్వం వాలంటీర్లపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని, చలో అమరావతికి వస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీ కే వీధి, కొయ్యూరు మండలాల కన్వీనర్ వేములపూడి పరమేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, వాలంటీర్ల సంఘం ప్రతినిధులు విజయ్, సింహాచలం, కొండబాబు, మరియమ్మ, బాలకృష్ణ, రమ్య, శిరీష, వెంకట్రావు తదితరులతో పాటు 17 పంచాయతీలకు చెందిన వాలంటీర్లు పాల్గొన్నారు.

30న పీసా గ్రామ సభలు : ఎంపీడీవో పీజీ రామకృష్ణ

విశాలాంధ్ర-గంగవరం : వివిధ కారణాల వల్ల మండలంలో వాయిదా పడిన పీసా గ్రామ సభలు ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి జి రామకృష్ణ తెలిపారు. మండలంలోని పిడతమామిడి ,పంద్రప్రోలు, ఎండపల్లి, గంగవరం, బయనపల్లి, మొల్లేరు గ్రామాల్లో ఇటీవల జరిగిన పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నికలు వాయిదా పడడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీన తిరిగి గ్రామ సభ నిర్వహించి ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలకు గ్రామస్తులను అధిక సంఖ్యలో తరలించే విధంగా సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో టామ్ టామ్ వేయించడం, ప్రజలను చైతన్యపరిచి అవసరమైతే వాహనాలు పెట్టి సమావేశాలు నిర్వహించే ప్రదేశానికి ప్రజలను తీసుకొచ్చేందుకు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 30న జరిగే పీసా గ్రామ సభలకు గ్రామాల్లో గల వాటర్ లందరూ తప్పనిసరిగా హాజరై ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఎన్నుకోవాలని తద్వారా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

కందికొత్తలు పండుగలో ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న కందికొత్తలు పండుగలో ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. తాడికొండ చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనాలు రావడం జరిగింది. గిరిజన సాంప్రదాయానికి ప్రతికగా ఈ కందికొత్తలు పండుగ నిర్వహిస్తారు. ప్రతి ఏట డిసెంబర్ చివరి వారంలో ఈ కందికొత్తల పండుగను జరుపుకుంటారు. కొండ పోడులో సాగుచేసిన కందులు, జొన్నలు, రాగులు, కొర్రలు, వరి పంటను ముందుగా గిరిజన దేవతలకు (గొడ్డలమ్మ & సతరమ్మ) నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం వాటిని ఆహారంగా స్వీకరిస్తారు. పండగ జరిగే వరకు పంట చేతికి వచ్చిన వాటిని ఆహారంగా తీసుకోరు. ఎమ్మెల్యే కందికొత్తలు సందర్భంగా తోటి మహిళలతో దింసా నృత్యాన్ని చేశారు. చాలా ఉల్లాసంగా, ఉత్సాహంగా చుట్టుపక్కల గ్రామాలు ప్రజలందరూ పాల్గొన్నారు.

కిషోరివికాసం ద్వారా బాల బాలికల భవిష్యత్తుకు తోడ్పాటు

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్రంలో ఆరు శాఖల భాగస్వామ్యంతో రూపొందించిన "కిషోరి వికాసం" కార్యక్రమం ద్వారా కిషోరి బాలబాలికల భవిష్యత్తు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిని ఎం సూర్యలక్ష్మి తెలిపారు. శనివారం అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో అనంతగిరి ఐసిడిఎస్ పిఓ సిహెచ్ సంతోషి కుమారి అధ్యక్షతన కిషోరివికాసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా అభివృద్ధి అధికారిని సూర్య లక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షులు శెట్టి నీలవేణి, అనంతగిరి జడ్పిటిసి దిశరి గంగరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు బాలబాలికల భవిష్యత్తు ఈ కార్యక్రమం ద్వారా ఆరు శాఖల భాగస్వామ్యంతో రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో, పాఠశాలలలో, వసతి గృహాలలో ఉన్న బాలబాలికలకు మరియు 18 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలు మధ్యలో చదువు మానేసిన వారిని ముఖ్యంగా గుర్తించి కిషోరి సమూహాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వారికి విద్య, ఆరోగ్యం రుతుపరిశుభ్రత, బాల్యవివాహాలు, ఫోక్స్ చట్టం, వృత్తి విద్య, స్వీయ, సంరక్షణ, మొదలగు అంశాలపై అవగాహన కల్పించుట కొరకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలో గల ఆశ్రమ పాఠశాలల వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు మరియు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్పిలు, వెల్ఫేర్ అసిస్టెంట్లలకు, అంగన్వాడి కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారు గ్రామస్థాయిలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి కిషోరి బాలురు బాలికల మరియు వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతగిరి మండలాన్ని బాల్య వివాహ రహిత మండలం గా తీర్చి దిద్దుటలో ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఏపీఓ అచ్యుతాంబ, సెక్టార్ సూపర్వైజర్స్, టొకూరు సర్పంచ్ మోస్య, పెద్ద బిడ్డ ఎంపీటీసీ అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం బెంచీలు సమకూర్చడం సంతోషంగా ఉంది

స్వర్గీయ ఆనందరావు కుమార్తె, అల్లుడు జ్యోతి, సూర్యనారాయణ, కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-చింతపల్లి : తమ తండ్రి జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం, ఆసుపత్రి, గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయాల చెంత ప్రజలు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని మడగల ఆనంద రావు కుటుంబ సభ్యులు అన్నారు. గతంలో చింతపల్లి రెవిన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి సాధారణ బదిలీలలో భాగంగా మైదాన ప్రాంతానికి వెళ్లి 30 ఏళ్ల క్రితం అక్కడ అనారోగ్య కారణాలతో మృతిచెందిన మడగల ఆనందరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు స్థానిక రెవిన్యూ (తహసీల్దార్) కార్యాలయంలో 2, ఆసుపత్రి లో 2, ముత్యాలమ్మ ఆలయం వద్ద 1 చొప్పున బెంచీలు సమకూర్చారు. ఈ బెంచీలను స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేసిన ఎంతోమంది తాము పనిచేసిన ప్రాంతాలను మరిచిపోతున్న ఈ రోజులలో గడచిన 30 ఏళ్ల క్రితం ఈ ప్రాంతంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించి మైదాన ప్రాంతానికి బదిలీ అయి అనారోగ్య కారణాలతో అక్కడ మరణించిన ఆనందరావు కుటుంబ సభ్యులు ఆయన పని చేసిన చింతపల్లి గ్రామాన్ని గుర్తుంచుకొని ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులైన ఆనందరావు కుమార్తె జ్యోతి, అల్లుడు నమ్మి సూర్యనారాయణ దంపతులతో పాటు అల్లుడు కోటేశ్వరరావు, మనవడు, మనవరాళ్లు పెద్ద మనసుతో మన్య

ప్రాంత ప్రజల సౌకర్యార్థం కూర్చునేందుకు బెంచీలు సమకూర్చడం అభినందనీయం అన్నారు. కుటుంబ సభ్యులు జ్యోతి, సూర్యనారాయణ దంపతులు మాట్లాడుతూ ఈ ప్రాంతంతో ఎంతో అనుబంధం కలిగి, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా ప్రతి ఒక్కరి హృదయాలలో స్థానం సంపాదించుకున్న ఆనందరావు కుటుంబ సభ్యులుగా ఈ ప్రాంతంలో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలన్న తలంపుతో వీటిని సమకూర్చడం జరిగిందన్నారు. దీనివలన ఆయన ఆత్మ సంతృప్తి చెందుతుందని తాము భావిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు కుమార్తె జ్యోతి స్నేహితులు మాదా బత్తుల భారతి, లక్ష్మి, పడాల సత్తిబాబు, గంగల జోగిరాజు, ముత్తా శ్రీనివాసరావు, స్థానిక రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అసర్ల సాగరానికి ఎసరు అనే వార్తపై స్పందన

విశాలాంధ్ర-జలుమూరు : సారవకోట, పాతపట్నం మండల సరిహద్దులో గల అసర్ల సాగరం అనే చెరువుపై శనివారం విశాలాంధ్రలో తెంబూరు అసర్ల సాగరానికే ఎసరు అనే వార్తపై టెక్కలి ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు. ఆ శాఖ. జె ఈఎం రాంబాబు శనివారం తెంబూరు ప్రాంతాన్ని సందర్శించి అక్కడ రైతులతో చర్చించి చెరువుపై విషయాలను సేకరించారు. ఈ వార్తపై స్పందిస్తూ అక్కడ. చెరువు విషయంపై పెద్దలను అడిగి తెలుసుకుని పాతపట్నం తాసిల్దార్ కు వివరణ పంపిస్తున్నట్లు జేఈ ఎం రాంబాబు తెలిపారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఆ ప్రాంత రైతులు అంటున్నారు.

1098 సేవలపై అవగాహన

విశాలాంధ్ర-పలాస: పలాస రైల్వే స్టేషన్ లో శనివారం చైల్డ్ హెల్ప్ డెస్క్ సూపర్ వైజర్ బాల సరస్వతి మరియు ఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి రైలు ప్రయాణికులకు 1098 పై అవగాహన కల్పించారు. బాల బాలికలు ఎవరైనా ఆపదలో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 139 కు సంప్రదించాలని తెలిపారు. అలాగే పిల్లల అక్రమ రవాణా, భిక్షాటన, తప్పిపోయిన పిల్లలు, మొదలగు వంటి విషయాలపై చైల్డ్ హెల్ప్ డెస్క్ సిబ్బంది అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ మంజుల చైల్డ్ హెల్ప్ డెస్క్ సూపర్వైజర్ బాల సరస్వతి మరియు ప్రయాణికులు పాల్గొనడం జరిగింది.

ఆస్తి దక్కించుకోవడానికే నకిలీ ఐపీఎస్ అవతారం

నకిలీ పోలీస్ అధికారి అరెస్ట్
అడిషనల్ ఎస్పీ దిలీప్‌కిరణ్

విశాలాంధ్ర-సాలూరు : డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మక్కువ మండలం బాగుజోల పర్యటనలో ఐపిఎస్ అధికారి గా హడావుడి చేసి సిబ్బందితో కలసి ఫోటోలు తీసుకుని వాట్సప్ లోస్టేటస్ పెట్టుకున్న నకిలీ ఐపిఎస్ అధికారి బలివాడ సూర్యప్రకాష్‌ను శనివారం మక్కువ పోలీసులు అరెస్ట్‌చేసి అడిషనల్ ఎస్పీ దిలీప్‌కిరణ్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. శనివారం సాయంత్రం స్థానిక రూరల్ పోలీస్ స్టేషనులో ఎఎస్పీ అంకితా సురానాతో కలిసి దిలీప్‌కిరణ్ వివరాలు వెల్లడించారు. దత్తిరాజేరు మండలం గడసాం గ్రామానికి చెందిన బలివాడ సూర్యప్రకాశరావు 2003లో సైన్యంలో చేరి 2005 వరకు పంజాబ్ రెజిమెంట్‌లో సిపాయిగా విధులు నిర్వర్తించాడు. తరువాత ఉద్యోగం విడిచిపెట్టి బొబ్బిలిలో తాండ్రపాపారాయ ఇంజీనీరింగ్ కళాశాలలో బిటెక్ పూర్తి చేశాడు. ఆతరువాత దూరవిద్య ద్వారా ఎంబిఏ పూర్తిచేశాడు. అప్పటినుండి గ్రామంలో ఉంటూ 2016 వరకు తండ్రితో పాటు కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ ఉండేవాడు. తూనికలు, కొలతల శాఖలో లైసెన్స్ పొందిన స్కిల్ వర్కర్‌గా 2023 వరకు పనిచేశాడు. ఆసమయంలో ఇన్స్పెక్టర్‌గా అవతారం ఎత్తాడని చెప్పారు. ఇదిలాఉండగా 2020లో కరోనా సమయంలో తండ్రి తవిటినాయుడు మరణించాడు. ఆ సమయంలో ఇంట్లో 2005లో తన తండ్రి గడసాం గ్రామంలో కొనుగోలు చేసిన 9.79 ఎకరాల పురోణీ కాగితాలు లభించాయి. వీటిని చూసి భూమి తనపేరున రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రయత్నాలు చేశాడు. సాగులో ఉన్నవారి దగ్గరకి వెళ్లి భూమిని రిజిస్ట్రేషన్ చేయమని కోరగా వారంతా తిరస్కరించారు. ఆ తరువాత 2024లో ఐపిఎస్‌కి ఎంపికయ్యానని ఊరిలో ఉన్నవారిని నమ్మించే ప్రయత్నం చేశాడు. ఐపిఎస్‌కి ఎంపిక అయ్యానని శిక్షణ నిమిత్తం వెళుతున్నానని అందరనీ నమ్మించి హైదరాబాదు హాస్టల్ ఉంటూ ఇటీవల స్వగ్రామం చేరుకున్నాడు. పోలీసు ఉన్నతాధికారిగా చలామణి అయితే తండ్రి కొనుగోలు చేసిన భూమిని తనపేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు వీలవుతుందని బలంగా నమ్మి ఈవిధంగా నకిలీ అధికారి అవతారం ఎత్తాడని తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పర్యటన డిసెంబరు 20వ తేదీన మక్కువ మండలంలో ఉందని తెలుసుకొని అక్కడకు నకిలీ యూనిఫాం, గుర్తింపు కార్డులతో ఐపిఎస్‌గా కారులో వచ్చాడన్నారు. నకిలీ అధికారి ప్రయాణిస్తున్న వాహనాన్ని అన్ని వాహనాలతోపాటు దుగ్గేరు దగ్గర నిలిపివేయడంతో అక్కడ నుండి బైక్‌పై బాగుజోల చేరుకొని, పవన్‌కళ్యాణ్ పర్యటన అనంతరంమ సిబ్బందితో ఫోటోలు తీసుకొని వాట్సప్‌లో స్టేటస్ పెట్టుకున్నాడు. దీనిని గుర్తించి పోలీసులు నిందితుడు

సూర్యప్రకాశరావుని పట్టుకొని అరెస్ట్‌చేసి రిమాండ్‌కి తరలిస్తున్నా మన్నారు. కేసు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. డిప్యూటీ సిఎం పర్యటనలో భద్రత వైఫల్యం జరగడంపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు, వాతావరణ అనునుకూలత పరిస్థితులలో అప్పటికప్పుడు ఏర్పాట్లు చేయడంతో నకిలీ అధికారిని గుర్తించలేకపోయామన్నారు. ఈకార్యక్రమంలో రూరల్ సిఐ రామకృష్ణ, సాలూరు రూరల్, మక్కువ ఎస్సైలు నరసింహామూర్తి, వెంకటరమణలు పాల్గొన్నారు.